మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :329 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 29-04-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం


Ph: 9912580066




## కేసీఆర్ స్పీచ్‌లో క్లారిటీ లేదు..


ఆపరేషన్ కగార్ హీట్ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత జానా రెడ్డితో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా తెలంగాణ-ఛత్తీస్‌ఘడ్ బోర్డర్ లో నెలకొన్న పరిస్థితులు.. కర్రెగుట్టలో కూంబింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఆపరేషన్ కగార్, శాంతి చర్చలు, కాల్పుల విరమణపై చర్చ జరిగింది.. నిన్న పీస్ కమిటీ సూచించిన అంశాలపై జానారెడ్డితో చర్చించారు.. 2005లో జరిగిన శాంతి చర్చలపై సీఎం ఆరా తీయగా.. అప్పటి కాంగ్రెస్ నిర్ణయాలను జానారెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. అయితే.. జానా రెడ్డితో భేటీ అనంతరం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. కగార్‌పై పార్టీలో నిర్ణయం తర్వాత ప్రభుత్వ విధానం ప్రకటిస్తామని తెలిపారు. నిన్న తాము నిర్ణయం ప్రకటించాకే కేంద్రానికి లేఖ రాస్తామంటూ కేసీఆర్ ప్రకటించారని రేవంత్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ అభద్రతాభావంలో మాట్లాడారని.. ఆయన స్పీచ్‌లో క్లారిటీ లేదంటూ పేర్కొన్నారు. కేసీఆర్ తన అక్కసు మొత్తం వెళ్లగక్కారని.. రాహుల్‌గాంధీకి, తనకు గ్యాప్ ఉందనడం అవాస్తవమంటూ పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ, తాను రెగ్యులర్‌గా టచ్‌లో ఉన్నామని.. ఆ విషయం బయటకు చెప్పాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అవసరాలకు అనుగుణంగా కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు.. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ విమర్శలు ఇప్పుడు కాదు.. అసెంబ్లీకి వచ్చి చేయాలన్నారు. పొగరు పెరిగింది.. అలాంటి వారికి పదవులు రావు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి మరోసారి అలర్ట్ చేసారు.. కొందరు ఎమ్మెల్యేలకు పొగరు పెరిగింది.. సీఎల్పీలో చెప్పినా తీరు మారలేదని సీఎం పేర్కొన్నారు.. ఎమ్మెల్యేలు హైదరాబాద్‌లో టైమ్‌పాస్ చేయడం సరికాదంటూ పేర్కొన్నారు. పథకాలను ఎమ్మెల్యేలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీలో అంతర్గత విషయాలు, కొందరు నేతల విమర్శలు.. గురించి కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే నష్టపోతారంటూ.. క్లియర్ కట్‌గా చెప్పారు. కొందరు పదవులు రాలేదని నోరుజారుతున్నారని.. వాళ్లకు పదవులు రావు.. అవకాశాలు ఉండవంటూ స్పష్టంచేశారు. పార్టీలో ఓపికతో ఉంటే పదవులు వస్తాయని చెప్పారు. తాను ఇంకా 20 ఏళ్లు రాజకీయాల్లో ఉంటానని పేర్కొన్నారు.

## కేటీఆర్‌కు గాయం..



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గాయపడ్డారు. జిమ్‌లో వర్కవుట్లు చేస్తుండగా.. ఆయన నడుముకు గాయం అయింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఆస్పత్రికి వెళ్లారు. పరీక్షలు చేసిన డాక్టర్లు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఈ విషయాలను స్వయంగా కేటీఆర్ తన ట్విటర్ ఖాతా ద్వారా తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' జిమ్‌లో వర్కవుట్ చేస్తుండగా.. నడుముకు గాయం అయింది. డాక్టర్లు కొన్ని రోజులు బెడ్ రెస్ట్ తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని మీ ముందుకు వస్తా' అని పేర్కొన్నారు.

## గ్రూప్-1 పిటిషనర్లపై హైకోర్ట్ సీరియస్..




హైదరాబాద్: గ్రూప్-1 రీవాల్యుయేషన్ మార్కులను పారదర్శకంగా వెల్లడించాలని కోరిన పిటిషనర్లకు తెలంగాణ హైకోర్టు జరిమానా విధించింది. తప్పుడు పత్రాలతో కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు రూ.20 వేల జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 పరీక్షల వ్యవహారాన్ని తొలి నుంచీ వివాదాలు చుట్టుముట్టిన సంగతి తెలిసిందే. ఈ అంశం హైకోర్టు, సుప్రీంకోర్టులకు సైతం చేరింది. చివరికి అన్ని అడ్డంకులు తొలగిపోయాయని అనుకున్న తరుణంలో రివాల్యుయేషన్ మార్కుల గురించి 19 మంది అభ్యర్థులు మళ్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్

2లో

## పద్మభూషణ్ బాలయ్యకు వెల్లువెత్తుతున్న ప్రశంసలు

తెలుగు కళామతల్లి ముద్దుబిడ్డ, హిందూపురం ఎమ్మెల్యే,బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బాలయ్య పద్మభూషణ్ పురస్కారం పొందారు. ప్రదానోత్సవ కార్యక్రమానికి బాలయ్య తెలుగుదనం ఉట్టి పడేలా పంచె కట్టుతో హాజరయ్యారు. సినీ రంగానికి బాలకృష్ణ సేవలను గుర్తించి కేంద్రం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. తెలుగు జాతికి, భాషకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన దివంగత ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెట్టారు బాలకృష్ణ. తన సుదీర్ఘ కెరీర్‌లో వందకు పైగా చిత్రాలలో నటించారు. ఇప్పటికీ యువ కథానాయకులకు దీటుగా వరుస సినిమాల్లో నటిస్తూ తన క్రమశిక్షణను, కళామతల్లిపట్ల ఉన్న అంకిత భావాన్ని చాటారు. మాస్, యాక్షన్ చిత్రాలతో పాటు, పౌరాణిక, చారిత్రక, సాంఘిక పాత్రలలో కూడా తనదైన నటనతో మెప్పించి ప్రేక్షకుల మన్ననలు

2లో



## సీఎం చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన అమరావతి రైతులు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి రైతులతో సోమవారం కీలక సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. రాజధాని కోసం భూములిచ్చిన 29 గ్రామాలకు చెందిన కొంతమంది రైతులను ఈ పున:ప్రారంభ పనుల్లో భాగం చేయాలని ముఖ్యమంత్రి భావించారు. ఈ నేపథ్యంలోనే కొంతమంది అమరావతి రైతులతో ఉండవల్లి నివాసంలో సమావేశం అయ్యారు. వారితో పలు కీలక విషయాల గురించి చర్చించారు. ప్రధాని రాక నేపథ్యంలో రైతులందరూ ఆ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. విధ్వంసం నుంచి రైతులు అమరావతిని కాపాడరంటూ ప్రశంసించారు.ముఖ్యమంత్రి చంద్రబాబుతో మీటింగ్ అయిపోయిన తర్వాత అమరావతి రైతులు మీడియాతో మాట్లాడారు.. ' రాజధాని అమరావతి నిర్మాణం విధ్వంసం నుంచి అభివృద్ధి పథం వైపు వెళుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్న కార్యక్రమానికి అమరావతి రైతులు రావాలని కోరారు. రైతులు, రైతు కూలీలను గ్రామాల వారీగా పిలిచి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. విధ్వంసం నుంచి రాజధాని అమరావతిని కాపాడారంటూ రైతులను ప్రశంసించారు. అమరావతి రాజధాని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి రాజధాని అని అన్నారు. మే 2వ తేదీన జరిగే సభకు అందరూ రావాలని ఆహ్వానించారు.

## దిద్దుబాటు చర్యలకు దిగిన కాంగ్రెస్ అధిష్ఠానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు అధిష్టానం క్లియర్ కట్‌గా సూచించింది. ఈ మేరకు పార్టీ అధిష్టానం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్యతోపాటు ఆయన కేబినెట్‌లోని మరో మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. ఆ క్రమంలో ఈ దాడులపై పార్టీ వైఖరిపై సర్వత్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉ

2లో

## విషవాయువుతో నిండిన బావిలో పడిన వ్యాన్..



ప్రయాణికులతో వేగంగా వెళ్తున్న వ్యాన్ బైక్ ను ఢీకొట్టింది.. దాంతో బైక్ సహా, వ్యాన్ అమాంతంగా పక్కనే ఉన్న ఓ పాడుబడిన బావిలో పడిపోయింది..ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద సంఘటన మధ్యప్రదేశ్ లోని మాందసార్ జిల్లాలో ఏప్రిల్ 27 ఆదివారం చోటు చేసుకుంది. జిల్లాలోని నారాయణ్ ఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచారియా గ్రామంలో వేగం అదుపు తప్పిన వ్యాన్ బైక్‌ను ఢీకొట్టి ప్రమాదానికి గురైంది. పూర్తి వివరాలలోకి వెళితే..పోలీసుల కథనం ప్రకారం వేగంగా వెళ్తున్న వ్యాన్ ముందు వెళ్తున్న బైక్ ను ఢీకొట్టి రోడ్డు పక్కనే ఉన్న బావిలో పడింది. ఆ సమయంలో వ్యాన్ లో ఇద్దరు చిన్నారులతో పాటు 13 మంది ఉన్నట్లు సమాచారం. ఓ బైకర్, వ్యానులోని 9 మందితో పాటు సాయం చేయడానికి వచ్చిన ఓ గ్రామస్థుడు మృతి చెందినట్లు వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన వారిని పోలీసులు చికిత్స నిమిత్తం స్థానిక

2లో

## గ్రూప్-1 పిటిషనర్లపై హైకోర్ట్ సీరియస్..

నగేశ్ భీమపాక ధర్మాసనం ఇవాళ (సోమవారం) విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ జారీ చేసిన మార్కుల మెమోకు, వెబ్‌సైట్‌లో ఉన్న మార్కులకు తేడాలున్నాయని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. రీవాల్యుయేషన్ చేపట్టి మార్కులను టీజీపీఎస్సీ పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనికి సంబంధించిన పత్రాలను కోర్టు ముందు ఉంచారు. అయితే పిటిషనర్లు తప్పుడు ధ్రువపత్రాలు చూపించారంటూ టీజీపీఎస్సీ న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అందుకు సంబంధించిన ఆధారాలను సైతం కోర్టులో ప్రవేశపెట్టారు. ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం ప్రాథమిక వివరాలను పరిశీలించి అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని నిర్ధారించారు. ఈ మేరకు వాస్తవాలను దాచి కోర్టును తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. పిటిషనర్లపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని జ్యూడిషియల్ రిజిస్ట్రార్‌ను జస్టిస్ నగేశ్ ఆదేశించారు. అలాగే వారికి రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

## పద్మభూషణ్ బాలయ్యకు వెల్లువెత్తుతున్న ప్రశంసలు

అందుకున్నారు బాలయ్య. గతంలో కూడా అనేక ఫిలింఫేర్, నంది అవార్డులతో సహా పలు పురస్కారాలు అందుకున్నారు బాలకృష్ణ.
ఇవాళ పద్మభూషణ్ అవార్డు అందుకున్న తరుణంలో బాలయ్యకు ప్రశంసలు కురిపిస్తున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, కేంద్ర, రాష్ట్రాలకు చెందిన మంత్రులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీడీపీ,కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ పార్టీలకు చెందిన నేతలు తమ అభినందనలను వివిధ రూపాల్లో తెలియచేస్తున్నారు.

## దిద్దుబాటు చర్యలకు దిగిన కాంగ్రెస్ అధిష్టానం

ండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిషత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్ధతో కట్టుబడి ఉండాలని నాయకులను ఆదేశించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి.

## విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ పరశురాం





ఘట్కేసర్ ఏప్రిల్ 28 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్, రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు విజిబుల్ లో భాగంగా భోగారం గ్రామం వెళ్లేదారిలో వేకిల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ పరశురాం. వెహికల్ చెకింగ్ లో నెంబర్ ప్లేట్ లేని 10 ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి, తదుపరి ద్విచక్ర వాహనదారుల యొక్క యజమానులను పిలిపించి కౌన్సిలింగ్ జరిపి, కొత్త నెంబర్ ప్లేట్ తెప్పించి వాహనాలకు బిగించి పంపించడం జరిగింది. పరశురాం మాట్లాడుతూ ప్రజలందరూ మీ యొక్క వాహనాలకు ముందు మరియు వెనుక భాగంలో తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ ఉండే విధంగా చూసుకోవాలని, ప్రజలందరు పోలీసులకి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విషవాయువుతో నిండిన బావిలో పడిన వ్యాన్..

ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వ్యాన్ డ్రైవర్ తప్పిదం వల్లే ప్రమాదం జరిగినట్లు సాక్షులు చెప్పినట్టుగా పోలీసులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఇతర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టాయి. భారీ క్రేన్ సాయంతో వ్యానును బయటకు తీశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న డిప్యూటీ సీఎం జగదీష్ దేవ్డా మాట్లాడుతూ..డ్రైవర్ వ్యాన్‌పై నియంత్రణ కోల్పోయాడని, రోడ్డు పక్కనే ఉన్న బావిలో పడిపోయిందని, బావిలో విషవాయువు ఉందని చెప్పారు. వ్యాన్‌లో ఇద్దరు పిల్లలతో సహా 13 మంది ఉన్నట్లు చెప్పారు.

## కాజీపేట చౌరస్తాలో సంబురాలు జరుపుకున్న బి ఆర్ ఎస్ నాయకులు



కాజీపేట ఏప్రిల్ 28 (నమస్తే హైదరాబాద్ ):
25వ రజతోత్సవ సభ విజయవంతమైనందుకు కాజీపేట చౌరస్తాలో 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు ఆధ్వర్యంలో టపాసులు పేల్చుతూ స్వీట్లు పంపిణీ చేసిన కాజీపేట బి.ఆర్.ఎస్ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు బి.ఆర్.ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ 25వ రజోత్సవ సభ సక్సెస్ చేసిన అన్ని వర్గాల ప్రజలకు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ కెసిఆర్ ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచమే అబ్బురపరిచే విధంగా సభలు సమాసాలు పెట్టడంలో దీటైన నాయకుడు కేసీఆర్ కొంతమంది చీడపురుగు లాంటి నాయకులు కాంగ్రెస్ దద్దమ్మలు మీటింగ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకునే నాయకులారా ఖబర్దార్ ఇప్పుడైనా కేసీఆర్ కోసం తెలుసుకోండి కేసీఆర్ అంటేనే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం తెలంగాణ స్త్రీమూర్తులు అంటే కేసీఆర్ కు ఒక తల్లి ఒక చెల్లి తోబుట్టు లాగా చూసుకునే కేసీఆర్ కోసం ఒక్క స్త్రీ రాలేదని అంటారా వారు ఎండ తాకిడికి వారి ఆరోగ్యం కాపాడుకోవాలని సభ ఏర్పాట్లకు ముందే స్త్రీమూర్తులందరికీ తెలియజేసినారు మీలాగా మీలాంటి ఆరు బోగస్ గ్యారంటీల్లా మీ లాగా దొంగ మాటలు ఏనాడూ మాట్లాడలేదు ఇప్పటికైనా రజతోత్సవ సభను చూసుకొని కళ్ళు మండేలా కాకుండా తెలంగాణ ప్రజల గొంతు నిండేలా మాట్లాడాలని తెలియజేసినారు ఇంకా ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్ సిరిమల్ల దశరథం నయీమ్ జుబేర్ కొండ్ర శంకర్ తండమల్ల వేణు మరియాల కృష్ణ బరిగల వినయ్ ఎస్.కె మహమూద్ మతిన్ ఇమ్మడి రవి సందీప్ గాజుల విజయ్ దూపెల్లి శివ మండల సుబ్బు సంకు రేవంత్ పోతుల సాంబయ్య పడిదల శేఖర్ బండి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల డ్రైనేజీ నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేయాలి.-సిపిఎం డిమాండ్



హనుమకొండ, ఏప్రిల్ 28 (నమస్తే హైదరాబాద్)
నాలుగో డివిజన్ పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని జ్యోతిబసు నగర్ ఫేస్ టు (కేనాలి కాలువ వెనక) మరియు రెండవ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, నల్ల కనెక్షన్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మున్సిపాలిటీ కార్పొరేషన్ అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ నార్త్ ఏరియా కార్యదర్శి బోట్ల చక్రపాణి గాదే రమేష్ లు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా గత 18 సంవత్సరాలకు పైగా జ్యోతిబసు నగర్ ఫేస్ 1 ఫేస్ 2 భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు నివాసముంటున్న మున్సిపాలిటీ అధికారులు నేటికీ రోడ్లు డ్రైనేజీ కరెంట్ స్తంభాలు నల్ల కనెక్షన్లు ఇవ్వకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడవ డివిజన్ ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీ ఎదురుగా ఉన్న కాలనీలలో రోడ్లు డ్రైనేజీ వీధిస్తంభాలు ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. తక్షణమే ఈ కాలనీ లలో మాలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇంద్రనగర్ సుధా నగర్ వినాయక నగర్ కుమార్ పెల్లి న్యూ రాయపూరా తదితర కాలనీలో పేదల నివసించే ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీ సరిగా లేక వర్షం వస్తే చెరువులను తలపించేలా ఉంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు కుక్కలు కోతులు దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు డ్రైనేజీ చెత్త రెగ్యులర్గా తీయకపోవడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని వారన్నారు కావున ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇంజపెల్లి రాజు మంద మల్లేశం అడపా తార నవీన్ క్రాంతి రవి పాపయ్య అమృత తదితరులు పాల్గొన్నారు

## కార్మికుడి కి రావలసిన డబ్బులు ఇప్పించిన కార్మిక నాయకుడు రవి




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "పి కే ఎల్ లిమిటెడ్ కంపెనీ" లో ప్రకాష్ అనే కార్మికుడు గత 20 సంవత్సరాల నుంచి పనిచేసేవారు, ఆరోగ్యం బాగా లేనందున "పి కే ఎల్ లిమిటెడ్" కంపెనీలో మానేయడం జరిగింది. ప్రకాష్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 1,18000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు ప్రకాష్ కు రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు 1,18000/- అలాగే కార్మికుని ఆరోగ్యం బాగాలేని కారణంగా గుడ్విల్ గా 1,50,000/- మొత్తం కలిపి 2,68000/- వేల రూపాయలు ఇప్పించడం, జరిగింది కార్మికుడు ప్రకాష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా, శిల్ప బృందావన్, మహంకాళి నగర్, ఛత్రపతి శివాజీ నగర్ కాలనీల లో గల పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి కాలనీ లో పాదయాత్ర చేసిన గౌరవ పి ఎస్ సి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో వరద నీటి కాల్వ ,డ్రైనేజి వ్యవస్థ ను మరియు మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, పీఏసీ చైర్మన్ గాంధీ దృష్టికి తీసుకు రావడం జరిగినది.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని, వరద నీటి కాల్వ ఔట్ లెట్ లో పెరుకపోయిన చెత్త చెదారం తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ఓపెన్ నాలలో మరియు వరద నీటి కాల్వ లో పూడికతీత పనులు త్వరితగతిన చేపట్టి రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు వరద ముంపు కు గురికాకుండా ఇప్పటినుంచే తక్షణ చర్యలు చేపట్టాలని, చెత్త చెదారం తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, వరద నీటి కాల్వ లో మురుగు నీరు కలవకుండా ప్రత్యేకంగా మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేసి అవసరమున్న చోట యు జి డి పైప్ లైన్ నిర్మాణము చేపట్టాలని పిఏసిచైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.

అదేవిధంగా కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, త్వరలోనే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకుందాం అని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, పొంగుతున్న మ్యాన్ హొల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు , మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని, సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.

అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి గాని కార్పొరేటర్ దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, జలమండలి అధికారులు మేనేజర్ ఝాన్సీ మరియు నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో ఆర్యవైశ్యులు కొవ్వొత్తుల ర్యాలీ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 28:
కాశ్మీరులోని పహల్గాం దాడిలో మృతి చెందిన కుటుంబాలకు సంతాపం తెలుపుతూ మండలంలోని ఆర్యవైశ్యులు ఆదివారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య నాయకులు మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాన్ని చూడడానికి వచ్చిన దేశీయ విదేశీయ పర్యాటకులను పాకిస్తాన్ ముష్కరులు అమానుషంగా కాల్చి చంపడం పిరికిపందుల చర్యని అన్నారు. పాకిస్తాన్ ...డౌన్ డౌన్, ముష్కరణ అంతం చేస్తాం అనే నినాదాలతో భారత ప్రభుత్వం భారత ఆర్మీ తగిన బుద్ధి చెబుతున్న దీనికి ప్రజలంతా మద్దతుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరిగంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న కోశాధికారి మా శెట్టి వెంకన్న, బండారు దయాకర్, తల్లాడ కేదారి, బుద్ధ వీరన్న ,బండారు నాగన్న, ఓరుగంటి సుభాష్, తల్లాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 28:
మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను తూర్పుగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గుండగాని సుధాకర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేసినందుకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు ధన్యవాదాలు తెలిపారు.సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండగాని మహేందర్, లింగంపల్లి హనుమంతు, గునిగంటి వెంకన్న, గుండగాని రమేష్, తాడూరి యాకన్న, గుండగాని లక్ష్మణ్, గుండగాని కన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# భూభారతితో నిర్దిష్ట గడువు లోపు భూ సమస్యల పరిష్కారం

## పక్కాగా రికార్డుల నిర్వహణ
## పారదర్శకంగా భూముల వివరాలు
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో భూ భారతి చట్టం మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సు కి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై రైతుల సందేహాలను సమస్య ల గురించి మాట్లాడి నివృత్తి చేసారు.

అనంతరం భూమి భారతి చట్టం గురించి కలెక్టర్ వివరిస్తూ

ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు. ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్ 4 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని సూచించారు.

భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదు కాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలలో పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందని తెలిపారు.

ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని, మే మొదటి వారంలో అన్ని జిల్లాలలో మొదటగా ఒక్కో మండలంలో,

అనంతరం మే లో అన్ని రెవెన్యూ గ్రామాలలో , భూ సమస్యలపై ప్రజల నుండి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.

రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వాటిని పరిశీలించి క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆధార్ తరహాలోనే భూకమతాల వారీగా భూదార్ సంఖ్య కేటాయిస్తారని, దీనివల్ల భూ వివాదాలకు ఆస్కారం ఉండదని, ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల హద్దులతో కూడిన (మ్యాప్) పటం పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు.

సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం మండలం లోని సీతా రాంపురం, సింగరాజు పల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు.

ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ. తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు జరగాలని, ఆ వెంటనే ఒపీఎంఎస్ లో అట్టి వివరాలను నమోదు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమం లో. మండల తహసీల్దార్ అండాలు, సివిల్ సప్లై డి. టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సుధాకర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):దేవరుప్పుల మండలం పెద్దతండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూగులోతు సుధాకర్ ఇటీవల అనారోగ్యానికి గురై సోమవారం తెల్లవారుజామున మరణించగా, విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి వారి ఇంటికి వెళ్లి సుధాకర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ, సుధాకర్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో,దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# శానిటేషన్ కార్మికులకు జీతాలు చెల్లించాలంటూ నిరసన..




**నమస్తే హైదరాబాద్ :** మార్కాపురం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల ఐదు నెలల గా వేతనాలు ఇవ్వటం లేదు. వెంటనే వేతనాలను ఇవ్వాలని ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.....

# తర్లుపాడు తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కెకె కిషోర్ కుమార్




**నమస్తే హైదరాబాద్ :**
తర్లుపాడు మండల తహసీల్దార్ గా కె కె కిషోర్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈయన గతం లో హనుమంతుని పాడు డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తు ప్రమోషన్ పై తహసీల్దార్ గా తర్లుపాడు లో బాధ్యతలు చేపట్టారు,కార్యాలయానికి విచ్చేసిన నూతన తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ కు తహసీల్దార్ సిబ్బంది పుష్పగుచ్చం, సాలువాతో సత్కరించి స్వాగతం పలికారు....

# ప్రభుత్వ పాఠశాల నీటి బోరు చోరీ



**నమస్తే హైదరాబాద్ :**
ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం అంకాలమ్మ పల్లి ఎస్సీ పాలెం లోని ఎలిమెంటరీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని నీటి బోరును గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం అటువైపు వెళ్లిన కొంతమంది వ్యక్తులు నీటి బోరు చోరీకి గురైనట్లుగా గుర్తించారు. ఇటీవలనే పాఠశాలకు వేసవి సెలవులు ఇవ్వడంతో దొంగలు తమ చేతికి పని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన నీటి బోరును చోరీ చేసిన దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.....

---

సత్తెనపల్లి నియోజకవర్గంలో మరియు తదితర ప్రాంతాల్లో కన్నా రంగయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా, నిరుపేదలకు మరియు వివిధ రంగాల వారికి విశిష్ట సేవలందిస్తున్న మాజీ మంత్రి వర్యులు మరియు సత్తెనపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారి వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న పల్నాడు జిల్లా, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు.



# ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శ్రీకాకుళం జిల్లా పలాస మాజీ సైనికులతో రాష్ట్ర కమిటీ ఆత్మీయ సమావేశం సంతోషదాయకం....రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**నమస్తే హైదరాబాద్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం నార్త్ డివిజన్ ఉపాధ్యక్షులు పూర్ణ చంద్ర రావు మరియు రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన పలాస అధ్యక్షులు ఇళ్లా మన్మథ రావు ల ఆధ్వర్యంలో పలాస మరియు నార్త్ డివిజన్ లో గల మాజీ సైనికులతోను మరియు కుటుంబ సభ్యుల తో ను ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం సంతోషదాయకంగా ముగిసినట్టు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్ మరియు ట్రెజరర్ ఉమా మహేశ్వరరావు లు కూడా ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొని పలు అంశాలపై మాజీ సైనికులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, ప్రతి మాజీ సైనికుడు క్రమశిక్షణతో ఉంటూ తమ స్థానిక అసోసియేషన్ లతో పాటు రాష్ట్ర అసోసియేషన్ కు కూడా సహకరించాలి అని



కోరారు. భారతీయులపై ఉగ్రవాదులు దాడులు చేస్తున్న నేపధ్యంలో, సైనికులత

# 75 % హాజరు ఉంటేనే తల్లికి వందనం పథకం వర్తింపు



**నమస్తే హైదరాబాద్ :**
ఏపీలో తల్లికి వందనం పథకంపై బిగ్ అప్డేట్. విద్యా సంవత్సరం ప్రారంభంలోగా తల్లికి వందనం పథకం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. మొత్తం రూ.15000 ఒకేసారి ఇవ్వాలా లేదా రూ. 7500 చొప్పున రెండు సార్లు జమ చేయాలా అనే దానిపై ప్రభుత్వం అధికారులతో చర్చిస్తోంది. కాగా 75 శాతం హాజరు ఉంటేనే తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు
తెలుస్తోంది. గతంలో 80% ఉండాలని నిబంధన పెడితే ప్రజల నుండి వచ్చిన వ్యతిరేకత వల్ల ఆ నిర్ణయం సంప్రదించుకున్నారు ప్రస్తుతం ప్రభుత్వ చర్యలు ఏమిటి అనేది చూడాలి..

# ఎన్ హెచ్ఆర్పిసి జిల్లా చైర్మన్ గా టి అంజినయ్య ఎంపిక

**నమస్తే హైదరాబాద్ :**
జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ కర్నూలు జిల్లా చైర్మన్ గా కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం పెద్ద మరివేడు గ్రామానికి చెందిన తలారి అంజినయ్య గారు ఎంపికయ్యారని ఎన్‌లిహెచ్‌ఆర్పిసి నేషనల్ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు నూతనంగా ఎంపికైన కర్నూలు జిల్లా చైర్మన్ గారికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎన్నో



సేవలందిస్తున్నారని ఆ సేవలను గుర్తించిన సంస్థ టి ఆంజినయ్య గారిని ఎన్ హెచ్ఆర్పిసి కర్నూలు జిల్లా చైర్మన్ గా అధికారికంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు అన్నారు అదేవిధంగా భారత రాజ్యాంగంలోని చట్టాలను అనుసరిస్తూ భారత దేశ పౌరులకు హక్కుల గురించి అవగాహన కల్పిస్తూ మానవ హక్కుల పరిరక్షణ కొరకై మరియు బాల్య వివాహాల ను అరికట్టే విధంగా అవగాహన కల్పిస్తారని మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన భంగం వాటిల్లిన జిల్లా చైర్మన్ న్యాయ పరిష్కారం జరిగే విధంగా విధులు నిర్వహిస్తారని తెలిపారు

# ఘనంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వార్షికోత్సవం



**నమస్తే హైదరాబాద్ :**
పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరులో సోమవారం శ్రీవిఘ్నేశ్వర స్వామి ఆలయ 26వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం తొరణపాకు కట్టి ,,స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు.అనంతరం శ్రీలక్ష్మి గణపతి హెూమం ,,పూర్ణాహుతి చేసారు.విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనం,అన్నదానం నిర్వహించారు.విచ్చేసిన అందరికీ వేసవి కారణంగా మజ్జిగ పంపిణీ చేసారు.



# సీఎం నారా చంద్రబాబు నాయుడు కి వివాహ పత్రికను ఇస్తున్న కోటపాటి జనార్దన్ రావు

**నమస్తే హైదరాబాద్ :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు కుటుంబ సమేతంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి తన చిన్న కుమార్తె డా.లక్ష్మీ శ్రీ వివాహానికి రావాలని వివాహ పత్రిక అందజేశారు.



## కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే భాష్యం





నమస్తే హైదరాబాద్ : క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామ నాయకులు షేక్ కరిముల్లా ఇటీవల యాక్సిడెంట్ కు గురికాగా వారిని పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆయన వెంట నాయకులు మొగల్ జాన్ తదితరులున్నారు

## స్టేట్ ర్యాంకర్ కు దాచుకున్న పాకెట్ మనీ ని బహుమతి గా ఇచ్చిన విద్యార్థి కోట.యశ్వంత్

నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర స్థాయిలో పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చరిత్రలో నిలిచిపోయేలే చెరగని ముద్ర వేసిన పావని చంద్రికకు అదే గ్రామానికి చెందిన కోట మారుతీ బాబు కుమారుడు యశ్వంత్ తన తల్లితండ్రులు తనకు రోజువారీ ఖర్చుల కోసం ఇచ్చిన సొమ్మును పావని చంద్రికకు బహుమతి ఇచ్చాడు.పావని చంద్రిక మాట్లాడుతూ తన అవసరాల కోసం తల్లితండ్రులు ఇచ్చిన సొమ్మును దాచుకుని నాకు బహుమతి ఇచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని,నావల్ల గ్రామానికి పేరు ప్రాఖ్యతలు రావడం గర్వాంగా ఉంది. ఎమ్మార్పియస్ మండల అధికార ప్రతినిధి కోట దాస్ మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అంటే ఇప్పుడున్న సమాజంలో చిన్న చూపుగా చూసేవాళ్ళు పావని లాంటి చాలా మంది విద్యార్థులు సాధించిన ఘనత మూలాన యావత్ దేశం మొత్తం ప్రభుత్వ పాఠశాలల వైపు చూస్తున్నారని, వీరి ఘనతకు కృతజ్ఞతగా ప్రభుత్వం, మరియు అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో సకల సదుపాయాలు కల్పిస్తే ప్రతి ఒక్క విద్యార్థి ఇదే విదంగా మార్కుల ప్రభంజనం సృష్టిస్తారని, అదే విదంగా మండలంలోని పాఠశాలల్లో సరైన క్రీడా మైదానాలు అందుబాటులో లేవని ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకొని క్రీడా మైదానాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తే క్రీడాల్లోను విద్యార్థులు ముందుకు వెళతారని తెలియజేసారు.అదే విదంగా మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేక విద్యార్థులు సూదురా ప్రాంతాలకు వెళ్తున్నారని, కొంతమంది స్థోమత లేక పై చదువులకు వెళ్ళలేక అంతటితో చదువు ముగిస్తున్నారని, ఈ కూటమి ప్రభుత్వం అయిన చొరవ తీసుకొని ప్రపంచంలోనే పెరుగాంచిన కారంపూడికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంగులూరి అనమయ్య, పంగులూరి శ్రీను, కోట మారుతీ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ట్రాక్టర్ ఇద్దరికి గాయాలు ఒకరు మృతి









నమస్తే హైదరాబాద్ : నాయక్ (అచ్చంపేట) మండలం తాడువాయి గ్రామానికి చెందిన వేమవరపు ప్రకాష్ రావు తన భార్య నందిని కూతురు అక్షయాతో కలిసి వాళ్ల అక్క గుడేటి జోష్నాని చర్చి ప్రతిష్ట మహోత్సవానికి తీసుకొని వస్తున్న క్రమంలో అచ్చంపేట దాటిన తర్వాత చెరుకుంపాలెం గ్రామ పరిధిలో ద్విచక్ర వాహనంపై వస్తున్న వీరిని వెనక నుండి టాక్టర్ ఢీకొనడంతో అక్షయ(2)సం.అక్కడికక్కడే మృతి చెందింది స్థానికులు హుటా హుటిన 108ఫోన్ చేసి క్ష త గ్రతులను సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు వైద్యులు వారికి ప్రధమ చికిత్స చేసి జోష్నా ని మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిజిహెచ్ తరలించారు బంధువులు కాంపొన్జేషన్ ఇవ్వాలని ట్రాక్టర్ డిమాండ్ చేస్తున్నారు

## ప్రారంభమైన సమ్మర్ ఫుట్ బాల్ క్యాంప్



నమస్తే హైదరాబాద్ :
గత 16 సంవత్సరాలుగా ఎంతోమంది క్రీడాకారులను జిల్లా స్థాయి ,రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో ఉత్తమ ఫుట్ బాల్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి సీనియర్ ఫుట్ బాల్ ప్లేయర్
బోనిగల ప్రేమయ్య ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సమ్మర్ ఫుట్ బాల్ క్యాంప్ సోమవారం స్థానిక ఎన్.ఆర్ % డ% పి.ఎం.హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ చారుగుళ్ల హరి ప్రసాద్, టైక్వాండో కోచ్ సయ్యద్ సలావుద్దీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రేమయ్యకు ఉన్న మక్కువ చూస్తూ ఉంటే ఆశ్చర్యం కలిగిస్తుందని ఒక స్థాయికి చేరిన తర్వాత కొందరిలో అలసత్వం ఏర్పడుతుందని కానీ ప్రతి సంవత్సరం నూతన ఉత్తేజంతో చిన్నారులందరిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి క్రమం తప్పకుండా నెలరోజుల పాటు పౌష్టిక ఆహారం అందిస్తూ ఆటకు సంబంధించిన దుస్తులను ఉచితంగా అందజేస్తూ క్యాంపు నిర్వహించడం తమను ఆశ్చర్యానికి గురి చేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రేమయ్య చీరాల పరిసర ప్రాంతాలలో ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రేమయ్య మాట్లాడుతూ తనకు సహాయ సహకారాలు అందజేస్తున్న నేషనల్ ఫుట్ బాల్ ప్లేయర్ నరేష్ (బాబాయ్) మరో సీనియర్ క్రీడాకారుడు రమ్మి కుమార్,కోచ్ ప్రసన్న కుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. నేటి నుండి ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం మే 31వ తేదీన ముగుస్తుందని సమ్మర్ ఫుట్బాల్ క్యాంప్ నిర్వాహకులు ప్రేమయ్య తెలిపారు. చీరాల మరియు పరిసర ప్రాంతాలలో ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ క్యాంపును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అలాగే గత సంవత్సరం ఈ సంవత్సరం కూడా చిన్నారులకు పోషకా హారం కొరకు రూ.2,000 అందించిన పోలుదాసు రామకృష్ణ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫుట్ బాల్ క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బిడ్డ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా మాగులూరి



నమస్తే హైదరాబాద్ : మాగులూరి హరిబాబు.. రాష్ట్ర ప్రభుత్వ విభాగం %ాజు-ా% హైకోర్ట్ స్టాండింగ్ కౌన్సిల్ ప్రతినిధి.. స్వగ్రామం హుస్సేన్ నగరం గ్రామం నుండి %గ్రా% పాఠశాలలో చదువుకొని, తాను ఎంచుకున్న న్యాయవాద వృత్తిలో కష్టపడి రాణిస్తూ.. ప్రవృత్తి లో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వ, తెలుగుదేశం పార్టీ సిద్దాంతాలకు అనుగుణంగా పార్టీ న్యాయ విభాగంలో సభ్యుని స్థాయి నుండి నేడు ప్రధాన కార్యదర్శిగా ఎదిగిన తీరు అభినందనీయం. డబ్బు గాని, గాడ్ ఫాదర్ గాని లేకుండా స్వయంకృషితో రాణించటం సమాజంలో నేడు ఎంత కష్టమో అందరికి తెలుసు. అలాంటిది కేవలం ప్రతిభ కొలమానంగా చూసే పార్టీ న్యాయ విభాగంలో కేవలం తన శ్రమ, కష్టపడే నైజంతో అంచెలంచెలుగా ఎదిగి నేడు ప్రభుత్వ శాఖలో భాగమయ్యారు. గ్రామీణ ప్రాంతాల రైతు కుటుంబాల పేద విద్యార్థులకు చేయూత నందించే మాగులూరి ఫౌండేషన్ వేదికగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. క్రమశిక్షణ, వృత్తిపట్ల అంకితభావం, శ్రమించే నైజం తో ఎదిగిన హరిబాబు.. యువత లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టపడి తమ తల్లి దండ్రులకు గర్వ కారణంగా నిలిచే స్ఫూర్తి నందించారు. మాగులూరి ఫౌండేషన్, పార్టీ అనుబంధ విభాగాలు, రాష్ట్ర ప్రజలందరి తరపున వారికి హార్దిక జన్మదిన శు భాకాంక్షలు

## ఎండ, వాన.. తాజాగా పిడుగులు.. ఏపీలో చిత్రవిచిత్ర వాతావరణం..

రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు మరో నాలుగు రోజులపాటు కొనసాగనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. వాతావరణ అనిశ్చితి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం (29-04-25) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

బుధవారం (30-04-25) శ్రీకాకుళంలో రెండు మూడు చోట్ల భారీ వర్షాలు, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, ఎన్టీఆర్, పల్నాడు, శ్రీసత్యసాయి,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదన్నారు.

## భారతీయుల ఐక్యత చాటి చెప్పేలా- శాంతి స్థాపనకు నడుము బిగిద్దాం

# శాంతి సంఘం అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్

నమస్తే హైదరాబాద్ : కాశ్మీర్లోని పెహల్గా%శీ% లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల మంత్రివర్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఏ.ఐ.సీ.సీ పిలుపు మేరకు కాశ్మీర్ పెహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిలో కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని కోరుతూ సోమవారం సాయంత్రం 6 గంటలకు హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా భవన్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా శాంతి స్తూపం వరకు జాతీయ జెండాలతో శాంతియుతంగా క్యాండిల్ వాక్ నిర్వహిస్తు.. ఉగ్రవాదుల దుశ్చర్యలకు కు,పాకిస్తాన్ కవింపు చర్యలకు నిరసనగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంతి సంఘం అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆధ్వర్యంలో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## ప్రజా పోలీస్ భరోసాలో భాగంగా రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ జి చరమంద రాజు

నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన హుజూర్ నగర్ సిఐ.జి.చరమంద రాజు, ప్రజా పోలీస్ భరోసా లో భాంగంగా సోమవారం గ్రామ పోలీస్ అధికారుల ద్వారా వివిద పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్ లను పిలిపించి రాబోయే గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, జిల్లా పరిషత్ ఎన్నికలలో ఎలాంటి నేరాలు చేయకుండా మంచి ప్రవర్తనతో మెలగాలని, గ్రామాలలో, పట్టణాలలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించరాదని ఈ సంధర్భంగా సి ఐ గారు వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఇట్టి కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్ ఐ జి.ముత్తయ్య, పాలకవీడు ఎస్ ఐ కే లక్ష్మినరసయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ళు, వాటర్ బాటిల్స్ పంపిణీ




నమస్తే హైదరాబాద్ : నేరేడుచర్ల వాసవి, వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందికి గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి సహకారంతో చలువ కళ్ళజోళ్లను శ్రీ సాయి స్టీల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని అయిత శంబులింగం సహకారంతో వాటర్ బాటిల్స్ ను అందజేశారు ఎస్ఐ రవీందర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎండ తీవ్రతతో, దాహంతో ఇబ్బందులు ఎదుర్కొంటారని వీటి నుండి కొంతమేరకు ఉపశమనం పొందడానికి కళ్ళజోళ్ళు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పి ఆర్ ఓ గరినె అరుణకుమారి ఐఇసి అధికారులు పవిత్రం శ్రీనివాస్, రేణిగుంట్ల శ్రీనివాస్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల విద్యాసాగర్ జిల్లా ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు జిల్లా సాంప్రదాయాల ఇంచార్జ్ వీరవల్లి శ్రీలత, కోటేశ్వరరావు రీజియన్ చైర్మన్ వెచ్చ సతీష్ జోన్ చైర్మన్ గెల్లీ లక్ష్మీనరసింహారావు వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐత కృష్ణ సుమంత్ వనిత క్లబ్ అధ్యక్షురాలు గరినేజ్యోతి మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజు గంధం అశోక్ పోలీస్ సిబ్బంది లక్ష్మయ్య, వీరాంజనేయులు, మండవ వెంకన్న, జ్యోతి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

## :ముదినేపల్లి మండలం వైయస్సార్సీపి సోషల్ మీడియా కన్వీనర్ కి జన్మదిన వేడుకలు





నమస్తే హైదరాబాద్ : :ముదినేపల్లి మండలం వైయస్సార్సీపి సోషల్ మీడియా కన్వీనర్ కి జన్మదిన వేడుకలు ముదినేపల్లి మండల సోషల్ మీడియా కన్వినర్ పేర్ని పృథ్వీ పుట్టినరోజు సందర్భంగా ఏం.పీ.పీ. రామిశెట్టి సత్యనారాయణ కార్యాలయం లో.. పుట్టినరోజు వేడుకలు జరిపారు.... ఈ కార్యక్రమం ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఏం.పీ.పీ.) రామిశెట్టి సత్యనారాయణ , రాష్ట్ర ముదిరాజ్ విభాగం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ , మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ, కలిదిండి ఏ.ఏం.సీ. మాజీ వైస్ చైర్మన్ బత్తిన కిషోర్, పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్ లు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేశారు పలువురు కుటుంబ సభ్యులు,స్నేహితులు,వై.ఎస్.అర్.పార్టీ కార్యకర్తలు, ప్రసారమాద్యమాలద్వారా శుభాకాంక్షలు తెలియచేసారు

# భూభారతి చట్టం - రైతుల చుట్టం


- భూమి హక్కులు భద్రం-భూ సమస్యల సత్వర పరిష్కారం
- రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రాత్మక మార్పు

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



నమస్తే హైదరాబాద్ : రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం భూమి హక్కులు భద్రం కోసం భూసమస్యల సత్వర పరిష్కారం కోసం భూభారతి చట్టం రైతుల చుట్టమని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు.సోమవారం కోదాడ చిలుకూరు మండల కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసినటువంటి భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం భూమి హక్కుల రికార్డు చట్టం -2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరై మాట్లాడుతూ. ప్రజల కోసం ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారాన్ని భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని జూన్ 2 నుండి ఆన్లైన్ భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇక పై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు.భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని. చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని ఒకవేళ రైతులకు ఎవర్కైనా న్యాయ సహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి జరిగేలా భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు.భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని తెలిపారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. ఎంతోమంది మేధావులు అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ. భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహనకల్పించారు. గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని,ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని,ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని ఎవరైనా వారి భూములకు సంబంధించిన పరిశీలించుకోవచ్చు అని వివరాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు తహసీల్దార్ ధృవ కుమార్, చిలుకూరు ఎంపీఓ. ముక్కపాటి నరసింహారావు, మండల స్పెషల్ అధికారులు, మండల అధికారులు, పిఎసిఎస్ చైర్మన్లు, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మండల ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టరు మోటార్ సైకిల్ ఢీ వ్యక్తి మృతి



నమస్తే హైదరాబాద్ : పోకూరి మాల్యాద్రి, ప్రమాదవ శాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివి పాలెం సమీపమున బైపాస్ రోడ్ లో నే కునాంపురం గ్రామానికి చెందిన కొల్లూరి మాధవరావు (48) ట్రాక్టరు మోటార్ సైకిల్ డీ కొనడంతో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనతోపాటు మరో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



నమస్తే హైదరాబాద్ :
నేడు సిపిఎం పార్టీ పాలకవీడు మండల కమిటీ సమావేశం వడ్డే సైదయ్య అధ్యక్షతన జరిగినది,సిపిఎం మండల కమిటీ సమావేశంలో మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ మే 01వ తారీఖున మండల కేంద్రంలో జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం( మేడే) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలు,ఉద్యోగ సంఘాలు, స్కీం వర్కర్లు, ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మాతంగి ఏసురత్నం ఎర్రెడ్ల మల్లారెడ్డి ఆర్లపూడి వీరభద్రం వడ్డే సైదయ్య పరంగి కృష్ణయ్య నన్నే పంగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు



నమస్తే హైదరాబాద్ :
కందుకూరు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంచుకోట కుప్పం నియోజకవర్గం లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సెల్వ రాజు ను చైర్మన్ గా గెలిపించుకుని భారీ ర్యాలీ సోమవారం జరిగింది. ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్, కుప్పం ఇన్చార్జి, కంచర్ల శ్రీకాంత్ తో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మోడీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం

## - కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి



నమస్తే హైదరాబాద్ : ,మే 2వ తేదీన అమరావతిలో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేద్దామని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. మోడీ అమరావతి పర్యటన నిమిత్తం చిలకలూరిపేట ఇన్చార్జిగా కావ్య క్రిష్ణారెడ్డి ని తెలుగుదేశం పార్టీ నియమించింది. సోమవారం చిలకలూరిపేటకు విచ్చేసిన కావ్య క్రిష్ణారెడ్డికి స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం కూటమి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల రాజధాని అమరావతి కి వచ్చే ప్రధానికి పెద్ద ఎత్తున జనంతో స్వాగతం పలుకుదామని, నియోజకవర్గంలోని నాయకులు ఆ విధంగా చర్యలు చేపట్టేలా కృషి చేద్దామని తెలిపారు.

# ప్రధానమంత్రి మోడీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం- ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



నమస్తే హైదరాబాద్ : ,మే 2వ తేదీన అమరావతిలో పర్యటిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన విజయవంతం చేద్దామని ఏంఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావుతెలిపారు.నరేంద్ర మోడీ అమరావతి పర్యటన నిమిత్తం తెలుగుదేశం పార్టీ పొన్నూరు ఇంచార్జ్ గా నియమించింది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రినిమ్మల రామానాయుడు తో కలిసి నియోజకవర్గ కూటమి నాయకుల సమావేశం పొన్నూరు నియోజకవర్గానికి విచ్చేసిన ఇంటూరి నాగేశ్వరరావు ను స్థానిక శాసనసభ్యులు దూళిపాళ్ల నరేంద్ర సోమవారం ఘన స్వాగతం పలికారు. కూటమి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల రాజధాని అమరావతి కి వచ్చే ప్రధానికి పెద్ద ఎత్తున జనంతో స్వాగతం పలుకుదామని, నియోజకవర్గంలోని నాయకులు ఆ విధంగా చర్యలు చేపట్టేలా కృషి చేద్దామని తెలిపారు.

# చంద్రబాబు రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న భాష్యం



నమస్తే హైదరాబాద్ : : మే 2వ తారీకు అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేయుచున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభ గురించి రాజధాని రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు . ఈ సమావేశంలో పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

మే 2వ తారీకు అమరావతి రాజధాని పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ గారు విచ్చేయుచున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభ గురించి రాజధాని రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు. ఈ సమావేశంలో పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గారు.









# నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





నమస్తే హైదరాబాద్ : అమరావతిలో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ పరిశీలకులు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రపంచం అమరావతి వైపే చూసేలా రాజధానిని అభివృద్ధి చేసేందుకు మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టి, సంకల్పం, నిబద్ధతతో ముందుకు నడుస్తున్నారన్న ఎమ్మెల్యేలు ప్రపంచ ప్రామాణిక ప్రమాణాలతో అమరావతిని నిర్మించాలనే దిశగా చంద్రబాబు నిరంతరం కృషి చేశారన్నఎమ్మెల్యేలు.రాజధాని అమరావతి అభివృద్ధి చెంది రాష్ట్రానికి కేంద్రం నుండి హామీలు రావాలంటే మే 2న భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కానున్న అమరావతి అభివృద్ధి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యేలు.

అందరూ ఈ చారిత్రాత్మక వేడుకలో భాగస్వాములు కావాలన్న ఎమ్మెల్యేలు.

రాజధాని అమరావతిలో పెదకూరపాడు నియోజకవర్గం కూడా భాగస్వామ్యం అవుతుందని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

లిరాజధాని గ్రామాలలో పెదకూరపాడులోని నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలు కూడా కలుస్తాయన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

మన అమరావతి అభివృద్ధి కోసం, మన భవిష్యత్తు కోసం, మన తెలుగు ప్రజల గర్వం కోసం అందరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నఎమ్మెల్యేలు.

ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి మన అమరావతిని ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన రాజధానిగా తీర్చి దిద్దుకుందామన్న ఎమ్మెల్యేలు.

కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు మిర్చి యాడ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివ రెడ్డి, సంగం డైరీ మాజీ చైర్మన్ కిలారు రాజన్ బాబు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రంశెట్టి రామకృష్ణ, టిడిపి అన్ని మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు.

# సినిమా



## ఏపీలో సమంతకు గుడి ఉందని తెల్సా.

అది కరోనా సమయం.. సినీ హీరో, హీరోయిన్ అభిమానులు అందరూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో గుంటూరు జిల్లా చుండూరు మండలం ఆలపాడుకు చెందిన తెనాలి సందీప్ కు హీరోయిన్ సమంత అంటే చచ్చేంత ఇష్టం. ఆమె నటన మాత్రమే కాదు ఆమె చేసే సేవా కార్యక్రమాలు అంటే కూడా అభిమానం. ఈ క్రమంలోనే ఆమె పుట్టిన రోజు నాడు వినూత్నంగా ఆమెకు శుభాకాంక్షలు చెప్పాలని నిర్ణయించుకున్నాడు. తన స్వంత ఇంటిలోనే ఆమెకు గుడి కట్టాలని నిర్ణయించుకున్నాడు. ఇంకేముంది 2023లో ఆమె పుట్టిన రోజు సందర్భంగా తెనాలిలో ఆమె విగ్రహాన్ని తయారు చేయించి విగ్రహావిష్కరణ చేయించారు. అప్పటి నుంచి ఆమె గుడిలో ప్రతి ఏటా ఆమె పుట్టిన రోజు నాడు అన్నదానం కూడా నిర్వహిస్తున్నారు. అనాథ బాలబాలికలు, వృద్దులను తెనాలి నుంచి తీసుకొచ్చి వారికి అన్నం పెట్టి పంపించారు.సమంత చిన్న పిల్లలకు చేస్తున్న కార్రక్రమాలతో స్పూర్తి పొందిన సందీప్ ప్రతి ఏటా అదే విధంగా అనాథ బాలబాలికలు అన్నదానం చేస్తున్నారు. సందీప్ పెద్ద పెద్ద ఉద్యోగాలు ఏమీ చేయడం లేదు. ఆటో నడుపుకుంటూ జీవించే సందీప్ కేవలం సమంత చేస్తున్న సేవా కార్యక్రమాల కారణంగానే గుడి కట్టించి అన్నదానం చేస్తున్నట్లు చెప్పాడు. ఆమె నిండు నూరేళ్ళు సుఖశాంతులతో విలసిల్లాలని కోరుకున్నాడు. సమంత తర్వాత టాలీవుడ్ లో మహేష్ బాబును అభిమానిస్తానని సందీప్ చెప్పాడు. చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు చేయిస్తున్నందుకే మహేష్ అభిమానిగా మారానని తెలిపాడు. సమాజం కోసం మంచి పనులు చేస్తున్న వారిని గుర్తుపెట్టుకోవాలన్న ఉద్దేశంతోనే తాను గుడి కట్టించినట్లు చెప్పుకొచ్చాడు.



## ప్రతిరోజు చియా సీడ్స్ తీసుకుంటే ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..?



గుండె ఆరోగ్యం, జీర్ణ వ్యవస్థ, బరువు నియంత్రణ, రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ కోసం నిపుణులు చియా విత్తనాలను సూచిస్తున్నారు. ఫిట్‌నెస్ ను కోరుకునే వారు, బిజీ ప్రొఫెషనల్స్, ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనుకునే వారు.. ఇలా ఎవరి ఆహారంలోనైనా చియా గింజలు ముఖ్యంగా మారాయి.చియా విత్తనాలను నేరుగా తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలిగే ప్రమాదం ఉంది. కొన్ని సందర్భాల్లో ఇవి ఆహార నాళంలో ఇరుక్కొని శస్త్రచికిత్స అవసరమయ్యే పరిస్థితులు ఎదురయ్యాయి. అందుకే చియా విత్తనాలను తినేటప్పుడు జాగ్రత్తగా ఉండడం అవసరం. ముందు నీటిలో నానబెట్టి తినడం మంచిది.

చియా విత్తనాలను నానబెట్టడం కేవలం అలంకారం కాదు. అవి నీటిని గ్రహించి జెల్ లాంటి పూతను తయారు చేస్తాయి. ఈ రూపంలో తినడం వల్ల శరీరానికి జీర్ణం సులభంగా జరుగుతుంది. ఫైబర్, ప్రోటీన్, ఒమేగా-3లు వంటి పోషకాలు చక్కగా విడుదలవుతాయి. నానబెట్టకుండా తింటే నీరు తగ్గి ఉబ్బరం, అసౌకర్యం కలగొచ్చు.నానబెట్టిన చియా గింజలు కడుపుపై మృదువుగా ఉంటాయి. జీర్ణవ్యవస్థలో సజావుగా కదిలేలా చేస్తాయి. బాహ్య ఫైబర్ పొర తొలగి కాల్షియం, మెగ్నీషియం, ఒమేగా-3లు వంటి పోషక పదార్థాలు శరీరానికి అందుతాయి. నానబెట్టకపోతే ఈ విలువైన పోషకాలు పూర్తిగా శరీరానికి ఉపయోగపడకపోవచ్చు. కాబట్టి చియా విత్తనాలను నానబెట్టడం వల్ల పూర్తి ప్రయోజనం పొందడం సాధ్యం అవుతుంది.నానబెట్టిన చియా గింజలు పుడ్డింగ్ లాంటి ఆకృతిని తీసుకుంటాయి. వీటిని స్మూతీలు, ఓట్‌మీల్, డెజర్ట్‌ల్లో వేసుకోవచ్చు. తినడానికి రుచికరంగా ఉంటాయి. కాబట్టి చియా విత్తనాలను వాడే ముందు కొద్దిసేపు నానబెట్టడం మంచిది. బరువు తగ్గాలని చూసే వారు చియా గింజల ఫైబర్ వల్ల త్వరగా తృప్తి చెందుతారు. డయాబెటిస్ ఉన్నవారు చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఉపయోగించుకోవచ్చు. అథ్లెట్లు, జిమ్‌కు వెళ్లేవారు శక్తి పెంపుదల కోసం వాడతారు. మలబద్ధకంతో బాధపడే వారికి ఫైబర్ సహాయపడుతుంది. శాకాహారులు ఒమేగా-3, ప్రోటీన్ కోసం చియా విత్తనాలను తీసుకోవచ్చు.

## ఇంట్లోనే ఉండి చేసే బిజినెస్‌తో లక్షల్లో లాభం!



మీరు ఉద్యోగం పొందడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుంటే. ఎక్కడా ఉద్యోగం రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వ్యాపారం కూడా మంచి ఆలోచనే. వ్యాపారం చేయడానికి డబ్బు ఎక్కడి నుండి వస్తుందని కొంతమంది అడుగుతారు. అలాంటి వ్యాపారం గురించి తెలుసుకుందాం. దీనిలో పెద్దగా పెట్టుబడి అవసరం లేదు. ఇంట్లో కూర్చొని లక్షల రూపాయలు సులభంగా సంపాదించవచ్చు. మీకు అగర్‌బత్తి తయారీ వ్యాపారం గురించి తెలుసా? దీని డిమాండ్ జీవితాంతం ఉంటుంది. వివాహాలు, మతపరమైన వేడుకలు, మతపరమైన కార్యక్రమాలలో దీని డిమాండ్ మరింత పెరుగుతుంది.మీడియా నివేదికల ప్రకారం, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (%ఖఎ×జ%) ధూపం కర్రల తయారీ వ్యాపారంపై ఒక ప్రాజెక్ట్ నివేదికను సిద్ధం చేసింది. ఈ నివేదిక ప్రకారం, ఇది పెద్దగా సాంకేతికత అవసరం లేని, ప్రత్యేక రకమైన పరికరాలు అవసరం లేని వ్యాపారం. అలాగే, ఈ వ్యాపారాన్ని తక్కువ డబ్బుతో ప్రారంభించవచ్చు. అగరుబత్తీలు తయారు చేయడానికి విద్యుత్ అవసరం లేదు.అగరుబత్తుల ఉత్పత్తిలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (%ఖఎ×జ%) ద్వారా ఉపాధి కల్పన కార్యక్రమం ఆమోదించబడింది. ఖాదీ అగర్‌బత్తి ఆత్మనిర్భర్ మిషన్ అని పిలిచే ఈ కార్యక్రమం దేశంలోని వివిధ ప్రాంతాలలో నిరుద్యోగులు, వలస కార్మికులకు ఉపాధి కల్పించడం, దేశీయ అగర్‌బత్తి ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. అటువంటి పరిస్థితిలో దీపావళి, ఛాత్ వంటి వివిధ సందర్భాలలో పూజా సామగ్రికి డిమాండ్ పెరుగుతుంది. అందువల్ల ఈ పండుగ సీజన్‌లో అగరుబత్తీల తయారీ వ్యాపారాన్ని సులభంగా ప్రారంభించవచ్చు. అగరుబత్తీలకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. ముడి సరుకుధూపం కర్రలను తయారు చేయడానికి అవసరమైన పదార్థాలలో గమ్ పౌడర్, బొగ్గు పొడి, వెదురు, నార్సిసస్ పౌడర్, సుగంధ నూనె, నీరు, సువాసన, పూల రేకులు, గంధపు చెక్క, జెలటిన్ కాగితం, రంపపు దుమ్ము, ప్యాకింగ్ పదార్థం ఉన్నాయి. ముడి పదార్థాల సరఫరా కోసం మీరు మార్కెట్లో మంచి సరఫరాదారులను సంప్రదించవచ్చు. అగరుబత్తీలు తయారు చేయడానికి ఎంత ఖర్చవుతుంది?అగరుబత్తీల తయారీలో అనేక రకాల యంత్రాలను ఉపయోగిస్తారు. వీటిలో మిక్సర్ యంత్రాలు, డ్రైయర్ యంత్రాలు, ప్రధాన ఉత్పత్తి యంత్రాలు ఉన్నాయి. భారతదేశంలో అగర్‌బత్తి తయారీ యంత్రం ధర రూ.35000 నుండి రూ.175000 వరకు ఉంటుంది. ఈ యంత్రంతో 1 నిమిషంలో 150 నుండి 200 అగరుబత్తీలను తయారు చేయవచ్చు. ఆటోమేటిక్ మెషిన్ ధర రూ. 90000 నుండి రూ. 175000 వరకు ఉంటుంది. ఒక ఆటోమేటిక్ మెషిన్ ఒక రోజులో 100 కిలోల అగరుబత్తీలను తయారు చేస్తుంది. మీరు దీన్ని చేతితో తయారు చేస్తే, మీరు రూ. 15,000 కంటే తక్కువ ధరకే ప్రారంభించవచ్చు.

## రన్ ఛేజింగ్ గురించి పిన్ టు పాయింట్ వివరించిన రన్ మెషిన్




ఒకటి మరో విజయవంతమైన ఛేస్‌ను స్క్రిప్ట్ చేసి, రాయల్ చాలెంజర్స్ బెంగళూరును (%=జదీ%) ఐపీఎల్ పట్టికలో టాప్‌కు చేర్చిన విరాట్ కోహ్లీ తన బ్యాటింగ్ మంత్రాల గురించి ఓపెన్‌గా మాట్లాడాడు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో, 163 పరుగుల లక్ష్యాన్ని చేధించే ప్రయత్నంలో %=జదీ% 26 పరుగులకు 3 వికెట్లు కోల్పోయింది. అయితే కోహ్లీ (51) మరియు క్రుణాల్ పాండ్యా (73 నాటౌట్) కలిసి 84 బంతుల్లో 119 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి 18.3 ఓవర్లలో విజయాన్ని సాధించారు. విరాట్ కోహ్లీ మాట్లాడుతూ వికెట్ పరంగా చూస్తే ఇది గొప్ప గెలుపు. ఇక్కడ కొన్ని మ్యాచ్‌లు చూసాం, కానీ ఈసారి పిచ్ వేరుగా ప్రవర్తించింది. ఛేస్ చేస్తున్నప్పుడు నేను ఎప్పటికప్పుడు డగౌట్‌తో మాట్లాడుతూ ఉంటాను. మేము టార్గెట్‌లో ఉన్నామా అని చూసుకుంటాను. నేను సింగిల్స్, డబుల్స్ కొనసాగిస్తూ, ఆట నిలిచిపోకుండా చూసుకుంటాను. ప్రజలు భాగస్వామ్యాల ప్రాముఖ్యతను మరిచిపోతున్నారు. కానీ ఈ టోర్నమెంట్లో భాగస్వామ్యాల ద్వారానే మేము బౌలర్లపై ఆధిపత్యం చూపిస్తున్నాం అని అన్నారు.క్రుణాల్ గురించి మాట్లాడుతూ కోహ్లీ, "ఆమె అద్భుతంగా ఆడాడు. అతడికి అవకాశం రావాల్సిన సమయం వచ్చింది. మేమిద్దరం చక్కగా కమ్యూనికేట్ చేసుకుంటూ, అతడు తన అవకాశాలను ప్రయత్నించాడు, నేను స్థిరంగా ఆడానని" చెప్పారు. కోహ్లీ ఔటైన తర్వాత, టిమ్ డేవిడ్ కేవలం ఐదు బంతుల్లో 19 పరుగులు చేసి గెలుపు పరిపూర్ణం చేశాడు. ఫినిషర్ల గురించి మాట్లాడుతూ కోహ్లీ అన్నారు, మా దగ్గర టిమ్ డేవిడ్, జితేశ్ లాంటి అదనపు ఫైర్ పవర్ ఉంది. ఇప్పుడు రొమారియో కూడా వచ్చాడు. చివర్లో ఇలాంటి బ్యాట్స్‌మెన్ ఉండటం మాకు గొప్ప సహాయంగా మారింది. బౌలర్లను పొగడ్తలతో ముంచెత్తుతూ, హేజిల్‌వుడ్, భువనేశ్వర్ బాగా బౌలింగ్ చేస్తున్నారు. క్రుణాల్ తన స్పీడ్‌ను మారుస్తూ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. సుయాష్ కూడా మాకున్న డార్క్ హార్స్. వికెట్లు లేకపోయినా, మిడ్ ఓవర్లలో మా స్పిన్నర్లు దాడి చేస్తూనే ఉన్నారు అని అన్నారు. డెల్హీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. మేము 10-15 పరుగులు తక్కువ చేశాం. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ కొంచెం కష్టంగా అనిపించింది. అయితే తర్వాత పిచ్‌పై నేమ్ పడటంతో బాటింగ్ సులభమైంది," అన్నారు. మన ఇన్నింగ్స్‌లో ఉద్దేశం మంచిదే, కానీ పిచ్ టూ-పేస్‌గా ఉండటం వల్ల ప్రభావం చూపింది. ఒక బ్యాట్స్‌మన్ వేగం పెంచగలిగితే ఇంకో 10-15 పరుగులు రావొచ్చేది. %ఖూ% మంచి ఫార్మ్‌లో ఉన్నందున అతడిని నంబర్ 4కి పంపించాం.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 29-04-25 (4).pmd 8 4/29/2025, 12:38 AM